


# కరపత్రం

SINCE 2014

శనివారం నవంబర్ 09 2024 సంపుటి :0 సంచిక : 31 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4

### సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ

# బర్త్‌డే విషెస్



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని పోస్టుకు రేవంత్‌రెడ్డి రిప్లై ఇచ్చారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. మరోవైపు సీఎం శుక్రవారం యాదాద్రి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడనున్నారు.రేవంత్‌రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రేవంత్‌రెడ్డి మరెన్నో పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలన్నారు.

# యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



2 లో

### మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు

## రేవంత్‌రెడ్డి శ్రీకారం

సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు

సిఎం వెంట నడిచిన పలువురు మంత్రులు



2 లో

## ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ

స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు.





2 లో



### అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు: బండి సంజయ్

జన్వాడ ఫాంహౌస్ కేసులో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయని భాజపా నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.



2 లో

### సామాజిక న్యాయం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారా?: ఎంపీ లక్ష్మణ్



2 లో

## ఎమ్మెల్యేలపై అనర్హత కేసు.. హైకోర్టులో విచారణ



హైదరాబాద్: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి.. నల్గొండలో పాదయాత్రా?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేస్తున్న అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.



2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 09 2024

## సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు సుప్రీం ధర్మాసనం వీడ్కోలు



భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం ఆయనకు వీడ్కోలు పలికింది.

దిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.

మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

## 'భారత దౌత్యవేత్తలకు సీక్రెట్ మెమో'.. వార్తలపై స్పందించిన విదేశాంగ శాఖ




దిల్లీ: ఖలిస్థానీ సానుభూతిపరుడు నిజ్జర్ హత్య అంశంలో భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారత దౌత్యవేత్తలకు కేంద్ర ప్రభుత్వం సీక్రెట్‌గా ఓ మెమో ఇచ్చారన్నది దాని సారాంశం. దీనిపై విదేశాంగశాఖ స్పందించింది. వైరల్ అవుతున్న ఆ మెమో నకిలీదని వెల్లడించింది. అసలేం జరిగిందంటే..

భారత విదేశాంగ పేరు తో ఇటీవల నెట్టింట ఓ మెమో చక్కర్లు కొడుతోంది. 2023 ఏప్రిల్ తేదీతో ఉన్న ఆ మెమోను మాజీ విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా జారీ చేసినట్లుగా ఉంది. కెనడా లోని ఖలిస్థానీ వేర్పాటువాదులను అడ్డుకునేందుకు భారతీయ మూలాలున్న గ్రూప్‌లతో ఓ బలమైన దళాన్ని ఏర్పాటు చేయాలని భారత దౌత్యవేత్త లను ఆదేశించినట్లు అందులో ఉంది. దీంతో ఇది కాస్త వైరల్‌గా మారింది.

ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. 'అది నకిలీది. అలాంటి మెమో ఏదీ కేంద్ర ప్రభుత్వం జారీ చేయలేదు' అని విదేశీ వ్యవహారాలకు చెందిన ఎక్స్‌టర్నల్ పబ్లిసిటీ అండ్ పబ్లిక్ డిప్లొమసీ విభాగం వెల్లడించింది. భారత దౌత్యవేత్తలకు హింసాత్మక నేరాలకు అంటగడుతూ తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపింది.

అయితే, భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ ఈ మెమో వార్తలు చర్చనీయాంశమయ్యాయి. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవల బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేయగా.. భారత్ తీవ్రంగా ఖండించింది.

# సామాజిక న్యాయం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారా?: ఎంపీ లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మోడల్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



"రాహుల్ గాంధీ ముందు వారి తాత, ముత్తాతల వైఖరి తెలుసుకోవాలి. చరిత్ర తెలుసుకొని బడుగు బలహీనర్గాలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ చరిత్ర రేవంత్ రెడ్డికి తెలియదు. కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించవద్దని అప్పట్లోనే రాష్ట్రాలకు నెహ్రూ లేఖలు రాశారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎటువంటి బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. మండల కమిషన్‌ను ఇందిరాగాంధీ పక్కన పెట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్ల వల్ల దేశం బాగుపడదని రాజీవ్ గాంధీ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ .. రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలి" అని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట

మొదటిపేజీ తరువాయి

యాదగిరిగుట్ట: ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

యాదగిరి గుట్ట విశేషాలు ఇవే!

గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు (%ఖుఋస్త్రఱతీఱస్త్రఖ్ము ూాఎఎశీఎఎశీఞఱశీఱ%) వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. (%ఖుఋస్త్రఱతీఱస్త్రఖ్ము ఎవఎజూశ్రీవ%) విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే



మొదటిపేజీ తరువాయి

అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి.. నల్గొండలో పాదయాత్రా?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేస్తున్న అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. భారాస కార్యకర్తలను గృహ నిర్బంధం చేస్తే ప్రజల మద్దతు లభించదన్నారు. పాదయాత్ర కాదు.. పాప పరిహార యాత్ర చేసినా కాంగ్రెస్ పాపం పోదని ఎద్దేవా చేశారు.

పేదల గూడు కూల్చింది ఒక చోట, పాదయాత్ర మరో చోట అని చెప్పారు. హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి నల్గొండలో పాదయాత్ర చేస్తారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి పాదయాత్ర మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల మద్దతు ఉంటే నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకన్నారు. పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భారాస నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన కారణం కాదా? అని హరీశ్‌రావు నిలదీశారు.

## అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జన్వాడ ఫాంహౌస్ కేసులో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయని భాజపా నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. మూసీ నది పక్కన ఇళ్లు కూల్చేసిన ప్రాంతంలో సీఎం



రేవంత్‌రెడ్డిపాదయాత్ర చేయాలని.. నల్గొండలో కాదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడారు. "ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేయాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కాకుండా.. ఎన్నికలు వచ్చినప్పుడు బయటకు వస్తే లీడర్ అవుతారా?రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనని కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. భారాసకు వ్యతిరేకంగా రేవంత్, నేను కొట్లాడామని.. అందుకే తామిద్దరం కేటీఆర్‌కు కలలోకి వస్తున్నాం. డైవర్షన్, కాంప్రమైజ్ పాలిటిక్స్ చేసే అలవాటు కేటీఆర్‌కే ఉంది. భాజపాకు స్పేస్ లేకుండా చేయాలనే కాంగ్రెస్, భారాస కుట్రలు చేస్తున్నాయి. ప్రజా నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నా.

రేవంత్.. మిమ్మల్ని జైలుకు పంపిన విషయం మరిచిపోయారా?

భారాస అధ్యక్షుడు కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటుంటే ఆయన కుమారుడు కేటీఆర్ యాక్టింగ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదు. ప్రధానిని కూడా కేటీఆర్ ఏక వచనంతో విమర్శిస్తున్నారు. ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదు. రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనంటూ సోషల్ మీడియాలో భారాస ప్రచారం చేస్తోంది. నేను, రేవంత్ ఒక్కటే అని చెప్పడానికి ఒక్క ఉదాహరణ చెప్పండి. కన్న బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా రేవంత్‌ను ఇబ్బంది పెట్టారు. జైలుకు పంపించిన విషయాన్ని ఆయన మరిచిపోయారా?అలాంటి వారితో కాంప్రమైజ్ అవుతున్నారా?ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కేసులపై హంగామా చేశారు. రేవంత్, కేటీఆర్ మధ్య ఒప్పందం ఉంది. అందుకే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు" అని బండి సంజయ్ ఆరోపించారు.

# మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

మూసీ పునరుజ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు.

మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది.

## అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే.. పదవుల్లో ఎందుకు?: షర్మిల

అమరావతి: అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు.



# తెలంగాణలో రాజకీయ సవాళ్లు

# ఆటం బాంబులా? ఐటం బాంబులా?

– శివప్రసాద్.. మేనేజింగ్ ఎడిటర్

- దీపావళి కి ముందునుండే తెలంగాణలో మాటల బాంబులు మొదలయ్యాయి.
- దీపావళి అయిపోయింది. కాని మాటల బాంబులు పేలుతున్నాయి.
- ఈ మాటల బాంబుల పేలుళ్లు ఎలా పరిణామిస్తాయేనని అందరూ మౌనంగా ఎదురు చూస్తున్నారు.




దీపావళికి ఒకటో రెండో పొలిటికల్ బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారి సంచలనంగా మారాయి. అయితే.. దీపావళికి ఎలాంటి బాంబులు పేలకపోవటంతో.. ఆయన వ్యాఖ్యలు ఆయనకే బూమరాంగ్ అయ్యాయంటూ ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. కాగా.. కచ్చితంగా బాంబులు పేలతాయని వారి కామెంట్లు ఇప్పటికే కౌంటర్ ఇచ్చిన మంత్రి పొంగులేటి, తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

నాటు బాంబు, లక్ష్మీ బాంబు కాదు, త్వరలో ఆటమ్ బాంబే పేలబోతోందంటూ మంత్రి పొంగులేటి మరోసారి సంచలన కామెంట్ వదిలారు.

గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే, కొందరు భుజాలు తడుముకుంటున్నారు.తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదు. తప్పు చేయకపోతే ఉలికిపాటు ఎందుకు. రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్లాయో బయటపడతాయి అంటూ మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లో బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన "ఫార్ములా వన్" కార్ రేసింగ్ విషయంలో నిధుల విడుదల వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ కీలక ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈడీ విచారణ కొనసాగుతోంది. అయితే "ఫార్ములా వన్" కార్ రేసింగ్ జరిగిన సమయంలో కేటీఆర్ మంత్రిగా ఉండగా, ఆయన సమక్షంలోనే, ఆయన ఆదేశాలతోనే నిధులు విడుదల చేశామంటూ అధికారులు కూడా తెలిపినట్టుగా ఈడీ పేర్కొంటోంది.కాగా ఈ విషయంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారని, అరెస్టుకు రంగం సిద్ధమైందని రకరకాల వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా గవర్నర్‌ను సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఇదే విషయంపై ఆయనతో చర్చించి అనుమతి తీసుకున్నట్టుగా కూడా వార్తలు వస్తున్నాయి.


## అరెస్టు చెయ్యండి జైల్లో ఆనందంగా యోగా చేసుకుంటా

ఈ వార్తలపై కేటీఆర్ కూడా స్పందించారు. తానే స్వయంగా సంతకం చేశానని, హైదరాబాద్ భవిష్యత్తు కోసమే అలా చేశానంటూ మీడియా ముఖంగా ఒప్పుకున్నారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోవాలని,ఆనందంగా జైలులో యోగా చేసుకుంటానని.మళ్లీ బయటకు వచ్చి పాదయాత్ర చేసుకుంటానంటూ చాలా సింపుల్‌గా సమాధానం ఇవ్వటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ,ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోంది. అంతేకాకుండా త్వరలోనే కేటీఆర్‌ను ప్రభుత్వం అరెస్ట్ చేయనుందని, అదే మంత్రి చెప్తున్న ఆటమ్ బాంబ్ అంటూ నెట్టింట పలువురు జోస్యం చెప్తూ పోస్టులు పెడుతున్నారు. మరి ఏం జరగనుందనేది ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.ఈ "ఆటం బాంబు"ల మాటలు జనానికి సినిమా "ఐటం బాంబు" సాంగుల మాదిరి వినోదాన్ని పంచుతున్నాయి.

# మల్కాజిగిరి పార్లమెంట్ పునర్విభజన ఎలా ఉండబోతుంది!

ప్రత్యేక వ్యాసం

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి






**మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం దేశంలోనే అతి పెద్దది.**

ఈ లోక్ సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 35 లక్షల పైగా ఓటర్లు ఉన్నారు. 2026 లో జరగబోయే నియోజక వర్గాల పునర్విభజనతో మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ స్థానాలు రెట్టింపయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ప్రస్తుతమున్న మేడ్చల్,**
కూకట్ పల్లి, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్.బీ.నగర్,సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లి నియోజకవర్గాల నుంచి బాలానగర్, అల్వాల్, నిజాంపేట లేదా బాచుపల్లి, కాప్రా, ఘట్ కేసర్,జవహర్ నగర్, హయత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలుగా ఏర్పాటయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**అయితే కంటోన్మెంట్ లో మాత్రం స్వల్ప మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.**

**కరోనా వల్ల ఆగిపోయిన జనగణన వచ్చే ఏడాది దేశ వ్యాప్తంగా చేపట్టనున్నట్లు సమాచారం.**

**ఈ లెక్కన 2025లో జనాభా గణించే ప్రక్రియ మొదలు పెట్టి 2026లో ముగించే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు.**
చివరిసారి 2011లో నిర్వహించిన ఈ ప్రక్రియను పదేళ్లకు ఒకసారి చొప్పున 2021లో చేపట్టాల్సింది.కానీ కరోనా మహమ్మారితో ఈ ప్రక్రియ వాయిదా పడింది. నాలుగేళ్లు అలస్యంగా 2025లో జనాభాను గణించేందుకు కేంద్రం సమాయత్తం అవుతోంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు ఆరాటపడుతున్న కొందరు నేతలు కొత్త నియోజకవర్గాలపై ఆరా తీస్తున్నారు.

**కూకట్ పల్లి నుంచి బాలానగర్..**

నియోజక వర్గాలు పునర్విభజన జరిగితే కూకట్ పల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో మరో కొత్త నియోజకవర్గం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. బాలానగర్ ను కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రస్తుతం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్లను కలుపుతూ కూకట్ పల్లి, కేపీహెచ్బీ, బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్లతో కూకట్ పల్లి నియోజక వర్గం ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. బాలానగర్ నియోజకవర్గంలో బాలానగర్, ఫతేనగర్, మూసాపేట్, బేగంపేట్ డివిజన్లు వచ్చే అవకాశం ఉందన్నప్రచారం సాగుతోంది.

## మేడ్చల్ లో రెండు

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒకటి లేదా రెండు కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశాలు అన్నట్లు తెలుస్తోంది. ఘట్ కేసర్ ఉమ్మడి మండలంలోని బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లతోపాటు ఘట్ కేసర్ మండల పరిధిలోని పోచారం, ఘట్ కేసర్ మున్సిపాలిటీలతో ఘట్ కేసర్ నియోజకవర్గం ఏర్పడే అవకాశం ఉంది.

అదే విధంగా జవహర్ నగర్ లేదా కీసర నియోజకవర్గం కేంద్రంగా నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు, జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రాంతాన్ని కలుపుకుని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుండ్ల పోచం పల్లి, తూంకుంట,మేడ్చల్ మున్సిపాలిటీలతోపాటు మేడ్చల్, శామీర్ పేట, ఎంసీ పల్లి రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలతో మేడ్చల్ కేంద్రంగా నియోజకవర్గం కొనసాగే అవకాశాలున్నాయి.

## మల్కాజ్ గిరిలో మరో నియోజకవర్గం..

మల్కాజ్ గిరిలో మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. అల్వాల్ సర్కిల్ లోని మచ్చబొల్లారం, వెంకటాపూర్, అల్వాల్ మూడు డివిజన్లతోపాటు కంటోన్మెంట్ నియోజవకవర్గంలోని బొల్లారం, కూకట్ పల్లిలోని ఓల్డ్ బోయిన్ పల్లిని కలుపుకొని అల్వాల్ కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ జనాభా తక్కువ ఉంటే సుచిత్ర, పేట్ బషీర్ బాగ్ ప్రాంతాలను సైతం ఇదే నియోజకవర్గంలో కలిపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఈస్ట్ అనందబాగ్, నేరేడ్ మెట్, మల్కాజ్ గిరి, మౌలాలి, గౌతమ్ నగర్ డివిజన్లు ఉండే అవకాశం ఉంది.

## ఉప్పల్ లో కొత్తగా కాప్రా..

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాప్రా కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కాప్రా నియోజకవర్గంలోకి ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, మీర్ పేట్ ఎస్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, కాప్రా డివిజన్లను చేర్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో నియోజకవర్గానికి సరిపడే జనాభా లేనట్లయితే నాగారం మున్సిపాలిటీని ఇందులో కలిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయతే ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ, చిలుకానగర్, రామాంతాపూర్, ఉప్పల్, నాగోల్ డివిజన్లు ఉండే అవకాశాలున్నాయి.

## ఎల్బీనగర్ లో హయత్ నగర్...

లాల్ బహదూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని సాధారణంగా ఎల్బీనగర్ అని పిలుస్తారు. వనస్థలీపురం, హయత్ నగర్, సరూర్?నగర్ లో కొంత భాగం, దిల్ సుఖ్ నగర్, కొత్తపేటలో కొంత భాగం, హస్తినాపురం ప్రాంతాలలో ఏర్పాటైన నియోజకవర్గంలో ప్రస్తుతం 5 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. అయితే కొత్తగా హయత్ నగర్ కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

హయత్ నగర్ మండలంలోని పెద్ద అంబర్ పేట, తుర్కంజాయల్, అబ్దుల్లాపూర్ పేట ప్రాంతాలతో పాటు ఇబ్రహింపట్నం, మహేశ్వరం అసెంబ్లీ సెగ్మెంట్లలోని కొన్ని ప్రాంతాలను కలిపి ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మిగితా ప్రాంతాలతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని కొనసాగించే అవకాశాలున్నాయి.

## కుత్బుల్లాపూర్ లో నిజాంపేట...

కుత్బుల్లాపూర్ లో నిజాంపేటను కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో లక్షన్నర ఓటర్లు ఉండగా, బాచుపల్లి, గాజుల రామారం (సర్కిల్ )ను కలుపుకొని నిజాంపేట కొత్తగా ఏర్పడే అవకాశం ఉంది. మిగితా ప్రాంతాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉండనున్నట్లు తెలిసింది.

# ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

## పుష్ప.2 ఇక రచ్చరచ్చే



తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# నిన్ను బతకనివ్వం

## సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్



సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన వరుస బెదిరింపు కాల్స్ ఇబ్బంది పెడుతున్నాయి. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. ఇంతకీ వాళ్ళు ఏమన్నారంటే.. సల్మాన్ ఖాన్-లారెన్స్ బిష్ణోయ్ ఈ చర్చ దేశంలో సంచలనం సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే చాలా మంది రెండు వర్గాలుగా చీలిపోయి కొందరు సల్మాన్‌కి మరికొందరు బిష్ణోయ్ గ్యాంగ్‌కి సపోర్ట్ చేస్తున్నారు. అయితే సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలిని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. అయితే మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు. కాగా, బాబా సిద్ధిఖీ, షారుఖ్, సల్మాన్‌ల మధ్య మంచి స్నేహం ఉంది.

# ప్రభాస్‌తో మరో మూడు భారీ సినిమాలు



అధికారికంగా ప్రకటించిన హెూంబలే ఫిల్మ్స్ ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హెూంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.

# ఎవరూ సపోర్టు చేయరు

## మిమ్మల్ని మీరే నమ్ముకోవాలి : దిల్‌రాజ్

నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వార్తలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి. అయితే యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని వస్తున్న వ్యాఖ్యలపై తాజాగా స్పందించాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. కిరణ్



అబ్బవరం నటించిన తాజా చిత్రం క. ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై మంచి విజయాన్ని అందుకోంది. అయితే ఈ సినిమా సక్సెస్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన దిల్ రాజు ఈ మధ్య యువ హీరోల సినిమాలకు తెలుగు ఇండస్ట్రీలో సపోర్ట్ రావాట్లేదని అని వస్తున్న వార్తలపై స్పందించాడు. యువ హీరోలకు ఒకటే చెబుతున్న. ఇండస్ట్రీలో మిమ్మల్ని మీరే ప్రూవ్ చేసుకోవాలి. ఎవడో ఏదో అంటున్నాడు అని మీరు భయపడకుడదు. కిరణ్‌కు ప్రతిభ ఉంది కాబట్టే క సినిమాతో ఈరోజు సక్సెస్ అయ్యాడు. మీ దర్శకుల దగ్గర ట్యాలెంట్ ఉంది కాబట్టి సక్సెస్ అయ్యాడు. ఇక్కడ టాలెంట్ మాత్రమే మిమ్మల్ని గుర్తిస్తుంది. మీకు సక్సెస్ వచ్చినప్పుడే మాలాంటి పెద్దలం వచ్చి అభినందిస్తున్నాం. ఈ సినిమా మీది. ఈ జర్నీ మీది. ఎవరో ఏదో చెస్తారు ఇండస్ట్రీలో అంటే ఎవరు ఏం చేయరు. మొన్న నా మూవీ ఫంక్షన్‌కి సినీ ప్రముఖులు రాలేదని జితేందర్ రెడ్డి సినిమా హీరో రాకేష్ అన్నాడు. రారు అమ్మ ఎందుకు వస్తారు. ఎవరి బిజీ వాళ్లది. ఎవరి లైఫ్ వాళ్లది. సినీ ప్రముఖులు వచ్చారా రాలేదా అనేది ముఖ్యం కాదు. నువ్వు ఎలా ప్రేక్షకుల దగ్గరికి నీ సినిమాకు తీసుకెళ్లావు అనేది ముఖ్యం. సో ఎటువంటి అంచనాలను పెట్టుకోకుండా మీరు కష్టపడి సినిమాను తీసి ఈ కంటెంట్‌తో ప్రేక్షకుల దగ్గరికి వెళ్లండి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# కియారా అద్వానీ హెయలు



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హెయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

